

కండ్లకోయలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మరుగుజ్జు కళాకారులతో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



సమావేశానికి హాజరైన బూత్ కమిటీల సభ్యులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరీలేసినట్టే..

- దేశంలో నంబర్ వన్ సీఎం కేసీఆర్
- అభివృద్ధి చెందిన రాష్ట్రం తెలంగాణ
- కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..
- బూత్ కమిటీల సమావేశంలో మంత్రి మల్లారెడ్డి



బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ రూరల్, అక్టోబర్ 30:** కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటువేస్తే మోరీలో వేసినట్టేనని, దేశంలో ఏ రాష్ట్ర ముఖ్య మంత్రి చేయలేని అభివృద్ధి పనులు తెలంగాణలో సీఎం కేసీఆర్ పదేండ్లలో చేసి దేశంలోనే నంబర్ వన్ సీఎం కేసీఆర్ నిలిచారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ బూత్ కమిటీల సభ్యులతో సోమవారం కండ్లకోయలోని ఓ గార్డెన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కోసం పద్నాగేండ్లు కొట్లాడి, సాధించిన తెలంగాణను అభివృద్ధిలో దేశంలో ఆదర్శంగా నిలిపారని అనారు. సీఎం పాలనలో సాగు, తాగు నీరు, కరంట్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, పింఛన్లు, రైతు ,దళిత,బీసీ,ముస్లిం బంధు, గృహలక్ష్మి తదితర పథకాలను అందించారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, గ్రామ పంచాయతీ భవనాలు, వీధిలైట్లు, ఆలయాలు అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని పనులు చేశానని అన్నారు.57 ఏండ్ల పాలించిన కాంగ్రెస్ దేశాన్ని సర్వ నాశనం చేసిందని, మర్చిపోయి కూడా కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పథకాలను ఇంటింటికీ తెలియజేసి బీఆర్‌ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

### కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా రాదు..

మేడ్చల్‌లో ఎవరూ గుర్తుపట్టని కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తున్నామని ప్రగల్భాలు పలుకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ముఖాలన్నీ పాసిపోయాయని, సీఎం కేసీఆర్ సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యే చేశారని, ఇప్పుడు ఆయన కొడుకును జడ్పీ చైర్మన్ చేస్తే అమ్ముడు పోయాడని ఆరోపించారు. కబ్జాకోరు మైనంపల్లి కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పిల్లిగా మారాడని, ఆయన మల్కాజ్‌గిరిలోనే గెలువనోడు మేడ్చల్‌కు వస్తే ఆయన మాట వినే పరిస్థితిలో ఎవరూ లేరని అన్నారు. ఎన్ని జిమ్ముక్కులు చేసినా మేడ్చల్‌లో కాంగ్రెస్‌కు డిపాజిట్ రాదని తెలిపారు.

### సేవ చేయడమే లక్ష్యం

ఏ లోటు లేని తాను ఇకపై ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని మంత్రి తెలిపారు. గతంలో నియోజవర్గంలో ఎవరు చేయలేని విధంగా ప్రతి గ్రామంలో రోడ్లు వేయించి, కులసంఘాల కమ్యూనిటీ భవనాలు నిర్మించి, ఆలయాలను అభివృద్ధి చేసి మీ ముందుకు వచ్చానని తెలిపారు. బీఆర్‌ఎస్‌కు కార్యకర్తలే బలం అని కాంగ్రెస్‌కు ఊరుకొక్క నాయకుడు కూడా లేడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజ మల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దయాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శైలజ, వైస్ ఎంపీపీ వెంకటేశ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్‌లు సురేశ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, సర్పంచ్‌లు బాబు యాదవ్, గణేష్, కరుణాకర్, లక్ష్మి, నర్మద, శ్యామల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దర్శన్, నాయకులు రాజమల్లారెడ్డి, అంతిరెడ్డి, బలరాంరెడ్డి, భాగ్యరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అశోక్, యూనుస్ పాష, సాయిలు, శివలక్ష్మి, రమాదేవి, రామకృష్ణుడు, పాండు, రవీందర్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

### మేడ్చల్ ప్రత్యేకమైన నియోజకవర్గం

దేశంలోనే మేడ్చల్ నియోజకవర్గం ఓ ప్రత్యేకమైనదని, ఐదు మండలాలు, 61 గ్రామ పంచాయతీలు, మూడు కార్పొరేషన్‌లు, ఏడు మున్సిపాలిటీలు గల ఏకైక నియోజకవర్గం మేడ్చల్ అని మంత్రి అన్నారు. 210 కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, 61 మంది సర్పంచ్‌లు, 44 మంది ఎంపీటీసీలు, 44 మంది కో ఆప్షన్ సభ్యులు, ఐదుగురు జడ్పీటీసీలు, ఐదుమంది ఎంపీపీలు, సింగిల్ విండో సభ్యులు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులంతా కలిసి 1200లకు పైగా పాలక వర్గ సభ్యులు ఉన్న నియోజకవర్గం ఓ చిన్న సామ్రాజ్యంలాంటిందని అన్నారు. మేడ్చల్‌కు ఉన్నన్ని వనరులు ఎక్కడా లేవని, జాతీయ రహదారులు, పరిశ్రమలు ఉన్నాయని, ఐటీ పార్కు ఏర్పాటు కాబోతున్నదని తెలిపారు. ఇలాంటి నియోజకవర్గానికి ఎంపీగా,ఎమ్మెల్యేగా,మంత్రినైనా సేవ చేసినందుకు అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

## మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**పీర్జాదిగూడ, అక్టోబర్30:** తెలంగాణ ఏర్పాడ్డాక ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పీర్జాదిగూడ కార్పొరేషన్ 13వ డివిజన్ కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలో పలుకాలనీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టో ప్రతులను ఇంటింటికి అందిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ 13వ డివిన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి శ్రీధర్‌రెడ్డి, నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ 14వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ హోటల్‌లో బజ్జీలు వేస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

## బీఆర్‌ఎస్ గెలుపు...పేదల జీవితాల్లో మలుపు



అభివృద్ధి చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న మేయర్ మేకల కావ్య, చామకూర శాలినిమహేందర్‌రెడ్డి

**జవహర్‌నగర్, అక్టోబర్ 30:** బీఆర్‌ఎస్ గెలుపు పేద ప్రజల జీవితాల్లో మలుపులాంటిదని, మంత్రి, మేడ్చల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపు ఇప్పటికే రుజువైందని, ఎక్కడ చూసిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మేయర్ మేకల కావ్య అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని 16, 19, 21, 22, 24, 25, 27, 28 డివిజన్‌లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మేయర్ మేకల కావ్య, చామకూర శాలినిమహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లావణ్యసతీష్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్‌పాషా, నాయకులు మహేశ్, వెంకటేశ్, శ్రీలత, కృష్ణవేణి, సుజాత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



చీర్యాల్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ

**కీసర, అక్టోబర్ 30:** కీసర మండలం చీర్యాల్‌లోని పలు బస్తీల్లో ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీనారాయణ మహిళలతో కలిసి మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మండలంలో ఎంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. కార్యక్రమంలో చీర్యాల్ బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**శామీర్‌పేట, అక్టోబర్ 30:** తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి



శామీర్‌పేట మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, బీఆర్‌ఎస్ శ్రేణులు

పెద్దపీట వేస్తూ దేశ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందజేసిందని ఎంపీపీ ఎల్లూభాయిబాబు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ అన్నారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో సోమవారం మంత్రి మల్లారెడ్డి తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 రోజులు గులాబీ దళిపతి కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. ప్రజలు, ఓటర్ల మద్దతులో మంత్రి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి, వార్డు సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, మురళి, సత్యనారాయణ, రవీందర్, పవన్‌ముదిరాజ్, మేడి రాజు, ప్రసాద్, వెంకటేశ్, మధు, చందర్, డేవిడ్, బాబు, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి

బీఆర్‌ఎస్ గెలుపు లక్ష్యంగా నాయకులు కర్యకర్తలు పని చేయాలని మూడుచింతలపల్లి మండలం అధ్యక్షుడు మలేశ్‌గౌడ్ అన్నారు. అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్‌లో సోమవారం మూడుచింతలపల్లి మండల స్థాయి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్‌గౌడ్ మాట్లాడుతూ బూత్‌ల వారీగా పార్టీని బలోపేతం చేసి మల్లారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించేందుకు కంకనబద్ధులై పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, గ్రామీణ యూత్ అధ్యక్షుడు నీరజ్‌గౌడ్,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,పార్టీశ్రేణులు పాల్గొన్నారు.